మదర్ డెయిరీ డైరెక్టర్ రాంరెడ్డికి మహేందర్‌రెడ్డి పరామర్శ


కృష్ణారెడ్డి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న డీసీసీబీ మాజీ చైర్మన్ మహేందర్‌రెడ్డి

రాజాపేట, అక్టోబర్ 6 : మండలంలోని జాల గ్రామంలో మదర్ డెయిరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి తండ్రి కృష్ణారెడ్డి ఇటీవల మృతిచెందాడు. ఆదివారం జరిగిన కృష్ణారెడ్డి దశదిన కర్మలో డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేశ్, నాయకులు గుంటి మధుసూదన్‌రెడ్డి, సందిల భాస్కర్ గౌడ్, కటకం స్వామి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లారెడ్డి, నర్సింహారెడ్డి, చింటు పాల్గొన్నారు.

సిమెంట్ పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకించాలి

- తెలంగాణ ఉద్యమ వేదిక జిల్లా అధ్యక్షుడు కొండేటి మురళి

సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేయనున్న స్థలాన్ని పరిశీలించి మాట్లాడుతున్న మురళి

రామన్నపేట, అక్టోబర్ 6 : రామన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న అదానీ అంబుజా సిమెంట్ పరిశ్రమను ప్రజలు వ్యతిరేకించాలని తెలంగాణ ఉద్యమ వేదిక జిల్లా అధ్యక్షుడు కొండేటి మురళి అన్నారు. సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేయనున్న స్థలాన్ని ఆదివారం ఆయన పరిశీలించి మాట్లాడారు. లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు చేస్తామని రైతుల వద్ద నుంచి 360 ఎకరాల భూమిని కొనుగోలు చేసి ఇప్పుడు కాలుష్య పరిశ్రమ ఏర్పాటు చేస్తామనడం సిగ్గుచేటన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం లాజిస్టిక్ పార్కు, డ్రైపోర్టును ఏర్పాటు చేసి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉద్యమ ఫోరం మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌కే చాంద్, నాయకులు దాసరి బుచ్చిరెడ్డి, నోముల శేఖర్, రమేశ్, మారయ్య, వెంకటేశం, శ్రీను, బుచ్చయ్య పాల్గొన్నారు.

గ్రామగ్రామాన రెడ్ క్రాస్ సొసైటీ నిర్మాణ కమిటీలు

- రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ లక్ష్మీనరసింహారెడ్డి

వైద్య శిబిరంలో పాల్గొన్న రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ లక్ష్మీనరసింహారెడ్డి

యాదగిరిగుట్ట, అక్టోబర్ 6 : జిల్లాలోని గ్రామగ్రామాన రెడ్‌క్రాస్ సొసైటీ నిర్మాణ కమిటీలు ఏర్పాటు చేసి అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అండగా నిలువడమమే ప్రధాన లక్ష్యమని రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి అన్నారు. మండలంలోని సైదాపురంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించి 150 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో రక్తదాన శిబిరాలను నిర్వహించి ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటామన్నారు. అనంతరం సైదాపురం రెడ్‌క్రాస్ సొసైటీ కమిటీ సభ్యులకు గుర్తింపు కార్డులు, బ్యాడ్జీలు అందజేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ డివిజన్ చైర్మన్ సద్ది వెంకట్‌రెడ్డి, డైరెక్టర్లు రాంరెడ్డి, నిమ్మయ్య, మండల నాయకులు మాను పాటి కృష్ణ, సైదాపురం చైర్మన్ పూలెపాక వెంకటేశ్, వైస్ చైర్మన్ గుండ నర్సింహులు, కోశాధికారి లక్ష్మయ్య, డైరెక్టర్లు మల్లేశ్, నరేందర్, రాంనర్సయ్య, భరత్, బాలరాజు, భాగ్యమ్మ, సుమతి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై అధికారులు స్పందించాలి : సీపీఎం

మాట్లాడుతున్న సీపీఎం మండల కార్యదర్శి నర్సింహ

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 6 : స్థానిక సమస్యలపై ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ అన్నారు. మండలంలోని బస్వాపురం గ్రామంలో ఆదివారం నిర్వహించిన పార్టీ గ్రామ శాఖ పదో మహాసభలో ఆయన మాట్లాడారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై సంబంధిత శాఖల అధికారులు చొరవ చూపాలన్నారు. గతంలో పేదలకు పట్టాలిచ్చిన స్థలాల్లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అనేకసార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. సీపీఎం నాయకుడు ఉడుత విష్ణు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సీపీఎం నాయకులు మల్లేశం, కృష్ణ, సత్యనారాయణ, బాలనర్సింహ, చంద్రయ్య, వెంకటేశ్, సిద్ధులు, జహంగీర్, భాస్కర్, దేవేందర్, ఐలయ్య, బాలకృష్ణ, దశరథ పాల్గొన్నారు.

'కేసుల పరిష్కారం తరువాతే గ్రూప్ 1 మెయిన్స్ నిర్వహించాలి'

మోత్కూరు, అక్టోబర్ 6 : గ్రూప్ - 1 నోటిఫికేషన్‌పై కోర్టులో ఉన్న కేసుల పరిష్కారం తరువాతే మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని ఓయూ జేఏసీ నాయకులు మర్రి అనిల్‌కుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రిలిమ్స్ ప్రశ్నాపత్రంలో 14 తప్పులు, ప్రిలిమ్స్‌లో అర్హత మీద ఉన్న జీఓ 29పై, పాత నోటిఫికేషన్‌లో స్థానికత ఆప్షన్‌ను తీసివేయడం వంటి కేసులు ఉన్నాయన్నారు. జీఓ 29 ప్రకారం ఓపెన్ కోటా పోస్టులకు కేవలం ఓపెన్ కేటగిరి(ఓసీ) అభ్యర్థులనే ఎంపిక చేసి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని తెలిపారు. మార్కుల ఆధారంగా ఒక క్రమంలో ఎంపిక చేయాల్సింది పోయి కులాల ఆధారంగా ఎంపిక అనేది శాస్త్రీయం కాదన్నారు. ఆర్థికంగా స్థిరపడిన ఓసీ కేటగిరి అభ్యర్థులు కోచింగ్ తీసుకుని సిద్ధంగా ఉంటారని, పేద కులాలకు చెందిన అభ్యర్థులు కోచింగ్ తీసుకోలేక వెనుకబడి ఉంటారని తెలిపారు. కష్టపడి చదివి ప్రిలిమ్స్ పరీక్షల్లో మార్కులు సంపాదించిన వారిని కాదని 200 ఓపెన్ పోస్టులు ఉంటే 1:50లో అగ్ర కులాలనే ఎంపిక చేయడం దారుణమన్నారు. ఈ విషయంపై ఎన్నోసార్లు మొరపెట్టుకున్నా వినకపోవడంతో న్యాయం కోసం కోర్టుకు వెళ్లినట్లు తెలిపారు. కేసులు కోర్టులో పెండింగ్‌లో ఉండగా మెయిన్స్ పరీక్షలు నిర్వహించడమేంటని ప్రశ్నించారు. కోర్టు తీర్పు వచ్చేవరకు పరీక్షలను నిర్వహించవద్దని కోరారు.

ఆర్ఎస్ఎస్ శత దినోత్సవం

పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు

భువనగిరి అర్బన్, అక్టోబర్ 6 : ఆర్ఎస్ఎస్ శత దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం పట్టణంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఇరేకార్ శివకుమార్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ స్థాపించి వంద సంవత్సరాలు పూర్తయిందన్నారు. సంస్థ దేశ భక్తుల కోసం, దేశం కోసం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ప్రతి పౌరుడు దేశం కోసం పాటుపడాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు సుదగాని ఆంజనేయులు, భిక్షపతి, గణేశ్, విజయభాస్కర్, వినోద్ పాల్గొన్నారు

మున్నూరు కాపు సంఘం పట్టణ అధ్యక్షుడిగా రవీందర్

బీబీనగర్, అక్టోబర్ 6 : మున్నూరు కాపు సంఘం పట్టణ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆకుల రవీందర్, ఉపాధ్యక్షులుగా నర్సింహ, బాలరాజు, నర్సింగ్‌రావు, ప్రధాన కార్యదర్శిగా పి.వెంకటేశ్, కోశాధికారిగా పెంచికల శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులుగా పరమేశ్, సదానందం, కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా రాజారాం, భాస్కర్, మహేందర్, సురేశ్, కార్యవర్గ సభ్యులుగా మల్లేశ్, నర్సింహ, సత్యనారాయణ, పోచయ్య, రాము, జానకీరామ్, జగన్, గణేశ్, శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

యాదగిరిగుట్టలో భక్తుల సందడి

ఆలయ క్యూ లైన్‌లో భక్తులు

యాదగిరిగుట్ట, అక్టోబర్ 6 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆదివారం భక్తుల సందడి నెలకొన్నది. దసరా సెలవులు, ఆదివారం కావడంతో స్వయంభూ పంచనారసింహస్వామిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తిరుమాఢవీధులు, క్యూ కాంప్లెక్స్ సందడిగా మారాయి. క్యూలైన్లు, ప్రసాద విక్రయశాల, లక్ష్మీ పుష్కరిణి, కల్యాణకట్ట, బస్టాండ్, శివాలయం భక్తులతో కిటకిటలాడాయి. స్వామివారి ధర్మ దర్శనానికి 2 గంటలు, వీవీఐపీ దర్శనానికి గంట సమయం పట్టిందని భక్తులు వెల్లడించారు. తెల్లవారుజామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి, ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వయంభూ ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. నిజరూప దర్శనంలో స్వయంభూ నారసింహస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు. ప్రధానాలయం వెలుపలి ప్రాకార మండపంలో సుదర్శన ఆళ్వారులను కొలుస్తూ అర్చకులు హోమం జరిపారు. స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవ సేవ అత్యంత వైభవంగా సాగింది. ఉత్సవమూర్తులను దివ్య మనోహరంగా అలంకరించి గజ వాహనంపై వేంచేపు చేసి కల్యాణోత్సవ సేవను జరిపారు. కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లను వేంచేపు చేసి కల్యాణతంతు చేపట్టారు. ప్రధానాలయం ముఖ మండపంలో స్వామివారికి ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు దఫాలుగా భక్తులతో సువర్ణ పుష్పార్చన జరిపించారు. బంగారు పుష్పాలతో దేవేరులకు అర్చన చేశారు. సాయంత్రం స్వామివారికి తిరువీధి సేవ, దర్బార్ సేవ అత్యంత వైభవంగా చేపట్టారు. రాత్రి స్వామివారికి తిరువారాధన చేపట్టి, తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన జరిపారు. పాతగుట్టలో స్వామివారికి నిత్యారాధనలు అత్యంత వైభవంగా సాగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. సుమారు 28వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలను కలుపుకొని స్వామివారి ఖజానాకు రూ. 32,50,448 ఆదాయం సమకూరిందని ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

లలితా త్రిపురసుందరి అలంకరణలో దుర్గామాత

ఆత్మకూరు(ఎం) : దుర్గామాత విగ్రహం వద్ద పూజలు చేస్తున్న భక్తులు

వలిగొండ : మహిళల కుంకుమార్చన

చౌటుప్పల్ : కరెన్సీ నోట్లతో అలంకరించిన దుర్గామాత విగ్రహం, మండపం

ఆలేరు టౌన్, అక్టోబర్ 6 : దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా పట్టణంలోని కనకదుర్గ ఆలయంలో నాలుగో రోజు ఆదివారం లలితా త్రిపురసుందరి అవతారంలో దుర్గామాత భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవ కమిటీ సభ్యులు అమ్మవారికి పూజలు నిర్వహించి ప్రసాద వితరణ చేపట్టారు.

మహాలక్ష్మీదేవి అలంకరణలో..

వలిగొండ : శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం దుర్గామాతను మహాలక్ష్మీదేవిగా అలంకరించారు. శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మంటపం వద్ద మహిళలు కుంకుమార్చన చేశారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానం చేశారు.

బీబీనగర్ : మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో బీబీనగర్ దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గామాత అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు అన్నదానం చేశారు.

భూదాన్ పోచంపల్లి : మండలంలో దుర్గాదేవి లలితా త్రిపురసుందరి అవతారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. దుర్గా కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

మోత్కూరు : మున్సిపాలిటీలోని ఆర్యవైశ్య భవనంలో ప్రతిష్ఠించిన దుర్గామాతకు మహిళలు కుంకుమార్చన చేశారు. అమ్మవారిని నూతన వస్త్రాలతో అలంకరించి కుంకుమ, లలితాపారాయణం పూజలు చేశారు.

కరెన్సీ నోట్లతో దుర్గామాత ముస్తాబు

చౌటుప్పల్ : పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారు లలితా త్రిపురసుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దుర్గామాత మండపాన్ని రూ.45లక్షల కరెన్సీ నోట్లతో అలంకరించారు. మండపం మొత్తం కరెన్సీ నోట్లతో కళకలాడింది. దాంతో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

బీబీనగర్ : పూజల్లో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ ప్రణీత, నాయకులు

మోత్కూరు : కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

బీఆర్ఎస్ పార్టీ సాయిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడిగా సుధీర్‌కుమార్

గ్రామ శాఖ అధ్యక్షుడు సుధీర్‌కుమార్‌ను సత్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్

ఆలేరు టౌన్, అక్టోబర్ 6 : మున్సిపాలిటీ పరిధిలోని సాయిగూడెం బీఆర్ఎస్ గ్రామ శాఖ నూతన కమిటీని పార్టీ మండలాధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, మున్సిపాలిటీ అధ్యక్షుడు పుట్ట మల్లేశంగౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గంగదారి సుధీర్‌కుమార్, ఉపాధ్యక్షులుగా ఇంజ రాజు, సెక్రటరీ జనరల్‌గా ముద్దపాక శ్రీను, కార్యదర్శిగా ఎండీ అంజాద్, కోశాధికారిగా చింతకాయల రవి, ప్రధాన కార్యదర్శిగా ఆలేటి కర్ణాకర్, గౌరవ సభ్యులుగా ఊదరి రాము, ఆలేటి నర్సింహులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సుధీర్‌కుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేసే వరకు పోరాటం చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో పార్టీ నాయకులు బీదని బాలరాజు, ఊదరి రాము, పుట్ట పవన్, గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆందోళ్‌మైసమ్మ ఆలయంలో ఎంపీ చామల పూజలు

ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న ఆలయ ఈఓ, అర్చకులు

చౌటుప్పల్, అక్టోబర్ 6 : మండలంలోని దండుమల్కాపురం ఆందోళ్‌మైసమ్మ అమ్మవారిని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు ఆలయ ఈఓ ఎస్.మోహన్‌బాబు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో సత్కరించారు. దసరా పండుగ నేపథ్యంలో ముందుస్తుగా వాహన పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ ఒక ప్రకటనలో తెలిపారు. గత ఏడాది కన్నా ఈసారి అధికంగా వాహనాలు వచ్చే అవకాశం ఉందన్నారు. దీంతో మందస్తుగా పూజలు ప్రారంభించినట్లు, ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.

డాక్టర్ రాజ్‌కుమార్‌కు వైద్య రత్న అవార్డు

వైద్య రత్న అవార్డు అందుకుంటున్న డాక్టర్ రాజ్‌కుమార్

భువనగిరి అర్బన్, అక్టోబర్ 6 : పట్టణంలోని ఆర్‌కే హాస్పిటల్ డాక్టర్ చావా రాజ్‌కుమార్‌కు బహుజన సాహిత్య అకాడమీ వారు వైద్య రత్న అవార్డును ప్రదానం చేశారు. తిరుపతిలో ఆదివారం నిర్వహించిన ఎనిమిదో సౌత్ ఇండియా నేషనల్ కాన్ఫరెన్స్‌లో ఈ అవార్డు అందజేశారు. పల్లె పల్లెకు వైద్యం కార్యక్రమంలో భాగంగా పది సంవత్సరాలుగా మారుమూల గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు వైద్య పరీక్షలు, మందులు అందజేసినందున ఈ అవార్డు దక్కిందని ఆయన తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆలేరు రూరల్, అక్టోబర్ 6 : మండలంలోని కొలనుపాకలో ఆదివారం 2001–2002 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు కొండల్‌రెడ్డి, వీరారెడ్డి, సుజాత, స్వర్ణలత, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలేరు రూరల్ : కొలనుపాకలో ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

ఆత్మకూరు(ఎం) : మండలంలోని కూరెళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2003 - 04లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకొన్నారు. 20సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకొని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పూర్వ ఉపాధ్యాయులను సత్కరించారు.

ఆత్మకూరు(ఎం) కూరెళ్లలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

రామన్నపేటలో నారాయణాద్రి, ఫలక్‌నుమా రైళ్లను ఆపాలి

ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న కాంగ్రెస్ నాయకులు

రామన్నపేట, అక్టోబర్ 6 : మండల కేంద్రంలో నారాయణాద్రి, ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపేలా చూడాలని మాజీ ఎంపీటీసీ తాటిపాముల శేఖర్‌గౌడ్ ఆదివారం భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. పాత తాలూకా, పాత నియోజకవర్గ కేంద్రమైన రామన్నపేట నుంచి రోజూ వ్యాపారం నిమిత్తం వందల మంది ప్రయాణిస్తుంటారని తెలిపారు. కరోనా సమయంలో రైళ్లను రద్దు చేయడంతో చేనేత వ్యాపారులు, గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజల కోసం ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపేలా చూడాలని ఎంపీని కోరారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యేకు వినతి

ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డిని కలిసిన మాందాపురం గ్రామ నాయకులు

వలిగొండ, అక్టోబర్ 6 : మండలంలోని మాందాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఆదివారం కలిసి గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాందాపురం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తాన్నారు.

కార్యక్రమంలో సోలిపురం సాగర్‌రెడ్డి, దంతూరి ఆంజనేయులు, సోలిపురం వెంకట్‌రెడ్డి, పల్సం నవీన్, పల్సం శివ, కుసంగి విజయ్ పాల్గొన్నారు.

ధర్మారెడ్డి కాల్వ పనులు వెంటనే పూర్తి చేయాలి

- రైతు సంఘం రాష్ట్ర నాయకుడు చంద్రారెడ్డి

మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర నేత బొంతల చంద్రారెడ్డి

రామన్నపేట, అక్టోబర్ 6 : దశాబ్దాలు అవుతున్నా ధర్మారెడ్డి కాల్వ పనులు పూర్తి కావడం లేదని, వెంటనే నిధులు మంజూరు చేసి కాల్వను పూర్తి చేయాలని రైతుసంఘం రాష్ట్ర నాయకుడు బొంతల చంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి అన్నారు. మండలంలోని సిరిపురం గ్రామంలో ఆదివారం నిర్వహించిన సీపీఎం గ్రామ శాఖ సమావేశంలో వారు మాట్లాడారు. కాల్వ కోసం భూములు కోల్పోయిన రైతులకు నేటికీ పరిహారం అందలేదన్నారు. అనేక సార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తుమ్మలగూడెం నుంచి సిరిపురం మీదుగా వెలిమినేడు వరకు బీటీ రోడ్డు వేయాలని కోరారు.

కార్యక్రమంలో నాయకులు జెల్లెల పెంటయ్య, అంజయ్య, అంబటి మల్లారెడ్డి, బడుగు రమేశ్, మిర్యాల భాస్కర్ పాల్గొన్నారు.

శ్రీచక్ర ప్రతిష్ఠతో అష్టైశ్వర్యసిద్ధి : రమణానంద మహర్షి

రమణేశ్వరంలో భక్తులతో యంత్ర ప్రతిష్ఠ కార్యక్రమం చేపడుతున్న సిద్ధగురువు రమణానందమహర్షి

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 6 : శ్రీచక్ర ప్రతిష్ఠలతో అష్టైశ్వర్యసిద్ధి, మానసిక ప్రశాంతత, సంపూర్ణ ఆరోగ్యసిద్ధి సంప్రాప్తిస్తుందని సిద్ధగురువు రమణానందమహర్షి భక్తులకు ఉపదేశించారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలోని శివశక్తి అనుగ్రహ మహాపీఠం రమణేశ్వరంలో భక్తులతో శ్రీచక్రాల ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా చేపట్టారు. ఈ సందర్భంగా రమణానందమహర్షి మాట్లాడుతూ శ్రీచక్ర ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొంటే సకల శుభాలు సంప్రాప్తిస్తాయని ఉద్బోధించారు. శ్రీచక్ర ప్రతిష్ఠాపనలో భాగంగా కనకదుర్గ, రుద్రభగవాన్, సాంబశివ, రాధాకృష్ణమయి సన్నిధానాల్లో భక్తులతో ద్రవ్య సమర్పణ, యంత్ర ప్రతిష్ఠాపన తదితర కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ, అన్నదానం కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమాల్లో వివిధ ప్రాంతాలకు చెందిన వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

108 అంబులెన్స్‌లో తనిఖీలు

అంబులెన్స్ రికార్డులను పరిశీలిస్తున్న మహేశ్‌కుమార్

బీబీనగర్, అక్టోబర్ 6 : మండల కేంద్రంలోని 108 అంబులెన్స్‌లో ఎమర్జెన్సీ మెడికల్ జిల్లా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మహేశ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. అంబులెన్స్‌లోని రికార్డులను, మందుల గడువు తేదీని పరిశీలించారు. కేసు వచ్చిన వెంటనే అంబులెన్స్ బయల్దేరాలని సూచించారు. ప్రజలు 108 వాహనాన్ని వినియోగించుకోవాలన్నారు.

ప్రతి ఉద్యోగికి విరమణ తప్పనిసరి

సురేందర్‌రెడ్డి దంపతులను సన్మానిస్తున్న నాయకులు

రామన్నపేట, అక్టోబర్ 6 : ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరని, విరమణ అనంతరం ప్రజాసేవ సంతృప్తిని, ఆరోగ్యాన్ని కలిగిస్తాయని పలువురు నాయకులు పేర్కొన్నారు. నలగొండ జిల్లా నీటి పారుదల శాఖ ఈఈగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన మండల కేంద్రానికి చెందిన బొడ్డు సురేందర్‌రెడ్డిని ఆదివారం ఆత్మీయులు, బంధువులు, వివిధ శాఖల అధికారులు సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు జినుకల ప్రభాకర్, గంగుల రాజిరెడ్డి, నకిరేకంటి మొగులయ్య, బందెల రాములు, నంద్యాల భిక్షంరెడ్డి, భీంపాక యాదయ్య, నర్సింహ, ధనుంజయ, నర్సిరెడ్డి, పృథ్వీరాజ్, అశోక్, రేహాన్, కృష్ణారెడ్డి, శంకరయ్య పాల్గొన్నారు.

అదుపుతప్పి చెట్టును ఢీకొట్టిన లారీ

- డ్రైవర్ మృతి

ప్రమాదానికి గురైన లారీ

నర్సింహ (ఫైల్)

బీబీనగర్, అక్టోబర్ 6 : ఇసుక లోడుతో హైదరాబాద్ వెళ్తున్న లారీ డ్రైవర్ అడ్డుగా వచ్చిన కుక్కలను తప్పించబోయి అదుపుతప్పి పక్కనే ఉన్న చెట్టును ఢీకొట్టాడు. దీంతో డ్రైవర్ మృతిచెందాడు. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం.. భువనగిరి మండలం రెడ్డినాయక్ తండాకు చెందిన ధరావత్ నర్సింహ (38) ఆదివారం తెల్లవారు